414



విషయము నంబరు :- 685

విషయము :- రుషికొండ ప్రాంతీయ అభివృద్ధి ప్లాను తయారు చేయుటకు స్వీకరించిన అభ్యంతరములు, సలహాలు ఆమోదించుట కొరకు.

- - - - -

ఎజెండా నోటు :-

నగరాభివృద్ధి సంస్థ తీర్మాణం నం.182, తే 24-2-88 దీలో రుషికొండ (తారకరామానగర్) ప్రాంతీయ అభివృద్ధి ప్లాను ఆమోదించుటకు తీర్మానించడ మైనది. సదరు తీర్మాణము జతపర్చడ మైనది. ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతముల అభివృద్ధి చట్టము 1975 ప్రకారము ప్రజలనుండి అభ్యంతరములు, సలహాలు, కోరుతూ రుషికొండ ప్రాంతీయాభివృద్ధి ప్లాను వార్తాపత్రికలలో ప్రచురించడ మైనది.

అందువలన ప్రజలనుండి అభ్యంతరములు, సలహాలు ఎక్కువగా స్వీకరించడ మైనది. మరియు సదరు అభ్యంతరములు, సలహాలు, క్షుణ్ణముగా పరిశీలించి ఫారము 11లో పట్టిక తయారు చేసి ఉపాధ్యక్షులవారి సిఫార్సులతో సహా ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతముల అభివృద్ధి చట్టములో రూలు 12(3) ప్రకారము ఆమోదించుచూ సదరు ప్రాంతీయ అభివృద్ధి ప్లాను గవర్నమెంటు వారికి ఆమోదము కొరకు పంపించుటకు నగరాభివృద్ధి సంస్థ ముందుంచడ మైనది.

22. 685 Approved.